**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తావిభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ 25.09.2024 సమయం 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. జమ్మూ కశ్మీర్ లో ఈరోజు రెండో విడత శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.
2. హర్యానా శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోనిపత్ జిల్లాలోని గుహాణాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బహిరంగ సభలో ప్రసంగిస్తారు.
3. లెబనాన్ రాజధాని బీరూట్ లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్ బుల్లా అగ్రనేత ఇబ్రహీం కుబైసీ మరణించాడు.
4. దేశంలో శనివారం వరకు కొంకణ్ ప్రాంతం, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ లలో అతి భారీ వర్షాలు కురియనున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**J&K POLLS-PM :** జమ్మూ కశ్మీర్ లో ఈరోజు రెండో విడత శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో ఓటుకు ఎంతో విలువ ఉందని కనుక ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. మొదటిసారి ఓటు వేస్తున్న యువతకు ఆయన అభినందనలు తెలిపారు. ఇలా ఉండగా 15 దేశాలకు చెందిన సీనియర్ దౌత్యవేత్తల ఉన్నతాస్థాయి బృందం ఈరోజు కశ్మీర్ లోయను సందర్శిస్తోంది. అమెరికా, మెక్సికో, గుయాణా, దక్షిణ కొరియా, పనామా, సింగపూర్, నైజిరియా, స్పెయిన్, దక్షిణ ఆఫ్రికా, నార్వే, టంజనీయా, రువాండ, అల్జీరియా, ఫిలిఫిన్స్ కు చెందిన దౌత్యవేత్తలు ఈ బృందంలో ఉన్నారు. వీరిలో రాయబార కార్యలయం దౌత్యవేత్తలు, ఉప దౌత్యవేత్తలు, రాజకీయ ప్రతినిధులు ఉన్నారు. కాగా జమ్మూ కశ్మీర్ లో మూడు విడతలుగా శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 18వ తేదీన 24 స్థానాలకు తొలి విడతలో ఎన్నికలు జరగ్గా, 26 స్థానాలకు ఈరోజు రెండో విడత ఎన్నికలు జరుగుతున్నాయి. వచ్చే నెల ఒకటో తేదీన మరో 40 స్థానాలకు మూడో విడత ఎన్నికలు జరుగుతాయి. అనంతరం వచ్చే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. **NSD**

**PM-SONIPAT RALLY :** హర్యానా శాసనసభ ఎన్నికల్లో ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. సోనిపత్ జిల్లాలోని గుహాణాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సోనిపత్, రోహతక్, పానిపట్ జిల్లాల్లోని 22 శాసనసభ నియోజకవర్గాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు భారతీయ జనతా పార్టీ ఈ ర్యాలీ నిర్వహిస్తోంది. ఈనాటి ర్యాలీని పురస్కరించుకుని ఆ ప్రాంతంలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇలా ఉండగా భారతీయ జనతా పార్టీకి ఘన విజయం కట్టబెట్టడానికి హర్యానా ఓటర్లు కృతనిశ్చయంతో ఉన్నారని ప్రధానమంత్రి సామాజిక మధ్యమం వేదికగా తెలిపారు. ప్రజాస్వామ్య పండగను ఆనందోత్సవాలతో జరుపుకునే వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ నెల 14వ తేదీన కురుక్షేత్రంలో ఒక ర్యాలీలో ప్రధానమంత్రి ప్రసంగించిన సంగతి తెలిసిందే. వచ్చే నెల 5వ తేదీన 90 స్థానాలు ఉన్న హర్యానా శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి. వచ్చే నెల 8న జమ్మూ కశ్మీర్ శాసనసభతో పాటు హర్యానా శాసనసభ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. **NSD**

**AMIT SHAH-MAHA ALLIANCE :** రానున్న శాసనసభ ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాల గురించి ఛత్రపతి శంబాజీ నగర్ బీజేపీ కార్యదర్శి వర్గ సభ్యులతో బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి అమిత్ షా సమావేశం నిర్వహించారు. మరత్వాడ ప్రాంతంలో ఉన్న 46 స్థానాల్లో కనీసం 30 గెలుచుకోవాలన్న సంకల్పంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశం అనంతరం జరిగిన చర్చల్లో కేంద్రహోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్లు సీట్ల కేటాయింపుపై చర్చించారు. **NSD**

**PM-DEENDAYAL BIRTH ANNIVERSARY :** ఈరోజు పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, తదిరులు నివాళులర్పించారు. గొప్ప జాతీయ మేధావి పండిట్ దీన్ దయాళ్ అంత్యోదయ ఆలోచనను ప్రతిపాదించారని, అభివృద్ధి చెందిన భారతదేశ సంకల్పం సాధించడంలో అమూల్యమైన పాత్ర పోషించారని సామాజిక మాధ్యమం వేదికపై ప్రధానమంత్రి శ్లాఘించారు. దేశం కోసం ఉపాధ్యాయ ప్రదర్శించిన అంకితభావం, సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయన్నారు. అమిత్ షా ఒక సందేశమిస్తూ.. దీన్ దయాళ్ ఉపాధ్యాయ బోధించిన సాంస్కృతిక జాతీయతవాద సిద్ధాంతాలను ప్రభుత్వ పథకాల్లో ప్రవేశపెట్టి ప్రజలు లాభం పొందేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేశారని చెప్పారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఒక సందేశమిస్తూ.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మన దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికే నూతన ఆర్థిక సిద్ధాంతాలను అందించారని రాజకీయాల్లో స్వచ్ఛత, నీతినిజాయితీలను స్థాపించారని చెప్పారు. **NSD**

**TELECOM-MEETINGS :** టెలికాం సెక్టార్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ తయారీదారులు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, టెలి ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ పై ఏర్పడిన కొత్త సలహా కమిటీ వేర్వేరు సమావేశాలను టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా నిన్న ఢిల్లీలో నిర్వహించారు. మన దేశాన్ని టెలికాం ఉత్పత్తుల తయారీ కేంద్రంగా తయారు చేయడంపైనా, సులభతర వాణిజ్యం మెరుగుదలపైనా ఈ సమావేశాల్లో దృష్టి సారించారు. ఈ సందర్భంగా సింధియా మాట్లాడుతూ.. మన దేశాన్ని టెలికాం తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, టెలి పరిశ్రమ సంఘాలు, భౌగోళిక స్థానిక తయారీదారులు...ఈ భాగస్వాములందరూ కలిసి పని చేయాలని కోరారు. దేశంలో స్వదేశీ పరిజ్ఞాన టెలికాం ఉత్పత్తులు తయారు చేయడానికి ప్రభుత్వ పథకాలతో పాటు ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహం PLI, తదితర ప్రోత్సాహకాలు ఉన్నాయని జ్యోతిరాధిత్య సింధియా చెప్పారు. **NSD**

**ISRAEL- QABISI KILLED :** లెబనాన్ రాజధాని బీరూట్ లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్ బుల్లా అగ్రనేత ఇబ్రహీం కుబైసీ హతమయ్యాడు. క్షిపణి, రాకెట్ దాడుల్లో హెజ్ బుల్లా కమాండర్ చనిపోయాడని ఇజ్రాయెల్ రక్షణ దళాలు IDF ధృవీకరించింది. లెబనాన్ ను కేంద్రంగా చేసుకుని IDF బలగాలు వరుసగా రెండో రోజు జరిపిన దాడుల్లో హెజ్ బుల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన ఇతర కమాండర్లతో సహా కుబైసీ హతమయ్యాడని తెలిపారు. కుబైసీ 1980 నుంచి హెజ్ బుల్లాలో వివిధ పదవులు నిర్వహించాడు. ఇజ్రాయెల్ పౌరులు, సైనికులపై జరిగిన అనేక దాడులకు వ్యూహకర్తగా ఉన్నాడు. అంతకుముందు నిన్న హెజ్ బుల్లా ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంపై రాకెట్ దాడి జరిపింది. ఇటీవల పరిణామాల్లో ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం నుంచి ఉత్తర సరిహద్దు వైపుకు తన దృష్టిని మార్చుకుని హెజ్ బుల్లా లక్ష్యంగా దాడులు జరుపుతోంది. ఉత్తర ప్రాంతం నుంచి హెజ్ బుల్లా తీవ్రవాద సంస్థ హమాస్ కు మద్దతుగా రాకెట్ దాడులకు పాల్పడుతోంది. **NSD**

**SRI LANKA PARLIAMENT :** శ్రీలంకలో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు అనూరా కుమార ది స్సనాయకే నిన్న రాత్రి శ్రీలంక పార్లమెం ట్ ను రద్దు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది . ఈ ఏడాది నవంబర్ 14వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు కూడా నోటిఫికేషన్ లో పేర్కొన్నారు . వచ్చేనెల నాలుగో తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మూడు రోజుల క్రితం దేశ నూతన అధ్యక్షుడిగా దిస్సనాయకే ఎన్నికయ్యారు. నేషనల్ పీపుల్స్ పవర్ కూటమికి ప్రస్తుత చట్టసభలో ముగ్గురే సభ్యులు ఉండగా ప్రధానమంత్రి డాక్టర్ హరిణి అమరసూర్యతో సహా ఇద్దరు సభ్యులు ఆయన మంత్రివర్గంలో

మంత్రులుగా ఉన్నారు. శ్రీలంక ప్రధానమంత్రిగా నేషనల్ పీపుల్స్ పవర్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ హరిణి అమర సూర్యా నిన్న ప్రమాణస్వీకారం చేశారు. **NSD**

**IMD-WEATHER :** దేశంలో శనివారం వరకు కొంకణ్ ప్రాంతం, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ లలో భీకర వర్షాలు కురియనున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తా కర్ణాటక, అంతర్ కర్ణాటక, విదర్భ ప్రాంతాల్లో కూడా భీకర వర్షాల సూచన ఉందని తెలిపింది. అస్సాం, మేఘాలయా, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ఉపహిమాలయా ప్రాంతం, సిక్కింలలో రేపటి వరకు భారీ వర్షాల సూచన ఉంది. కాగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని IMD హెచ్చరించింది. **NSD**

**BADMINTON-MACAU OPEN:** మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ 16వ రౌండ్ కి భారత క్రీడాకారులు గాయత్రి గోపిచంద్-త్రిష జోలి ప్రవేశించారు. వారు జపాన్ జంట ఆకారి సాతో-మాయతగుచ్చిలాను 15-21,21-16,21-14 స్కోరుతో ఓడించి ప్రీక్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు. రేపు జరిగే ఈ మ్యాచ్ లో భారత జంట తైవాన్ కు చెందిన చీచూన్-తెంగ్చ్యాన్ సూన్ జంటతో తలపడుతుంది. గాయం నుంచి కోలుకుని తిరిగి బరిలోకి దిగిన ప్రపంచ మాజీ నెంబర్ వన్ కిందాబి శ్రీకాంత్... పురుషుల సింగిల్స్ లో ఇజ్రాయెల్ ఆటగాడు డుబోవెంకో డ్యానిల్ తో ఈ ఉదయం తలపడుతున్నారు. **NSD**

**TELANGANA-MAOISTS :** తెలంగాణలో సీపీఐ మావోయిస్టు పార్టీ తన మనుగడను కోల్పోయింది. పార్టీ కార్యకలాపాలను పునరుద్ధరించే అవకాశమే లేదని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. హైదరాబాద్ లో నిన్న సాయంత్రం విలేకర్ల సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ... తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు పార్టీ ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రజల నుంచి మద్దతు లేదని తెలిపారు. గ్రూప్ నుంచి వెళ్లిపోయిన వారిని పోలీస్ ఇన్ ఫార్మర్లుగా ముద్ర వేసి మావోయిస్టులు తమ కార్యకర్తలనే చంపుకున్న సంఘటనలు ఉన్నాయని చెప్పారు. **MSL**

**SC-FINANCE- TAX :** సుప్రీంకోర్టు 573 ప్రత్యక్ష పన్ను కేసులను పరిష్కరించింది . ఐదు కోట్ల రూపాయల కంటే తక్కువ పన్ను మొత్తానికి సంబంధించిన ఈ కేసుల పై అప్పీల్ దాఖలు చేయడంలో ద్రవ్య పరిమితిని సవరించిన దృష్ట్యా సుప్రీంకోర్టు ఈ కేసులను పరిష్కరించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. **NSD**

**ISRAEL- QABISI KILLED:** Top Hezbollah commander Ibrahim Qubaisi has been killed in an Israeli airstrike in Lebanon's capital Beirut. The Israel Defense Forces, IDF have confirmed that it killed the commander of Hezbollah's missiles and rockets force in an airstrike. IDF struck the Hezbollah-controlled area of Beirut for a second consecutive day after mounting a new wave of airstrikes in Lebanon. Qabisi was hit alongside additional central commanders of Hezbollah's missiles and rockets force. He had held several significant roles within Hezbollah since 1980 and was responsible for planning and executing numerous attacks against Israeli civilians and soldiers. Earlier, yesterday, Hezbollah had fired rockets into north Israel. In recent developments in the ongoing Gaza conflict, Israel is shifting its focus from South-side to the northern frontier, where Hezbollah has been firing rockets into Israel in support of Hamas. The Israeli government is securing the border and setting the stage for a long conflict, inflicting heavy blow to Hezbollah. Last week, in the worst security breach in its history thousands of pagers used by Hezbollah members exploded. The operation was widely attributed to Israel, however, it has not confirmed or denied the responsibility. Hezbollah has vowed that it will not back down until a ceasefire is reached in Gaza.

**PM-SONIPAT RALLY :** Campaigning has picked up for the Haryana Assembly Polls. Senior BJP leader and Prime Minister Narendra Modi will address a public meeting in Gohana in Sonipat District of Haryana today. Through this rally, BJP will try to woo voters of 22 Assembly constituencies falling in Sonipat, Rohtak and Panipat. In view of today's rally, security has been tightened up in the area. In a social media post, the Prime Minister said, the people of Haryana have made up their mind to ensure a landslide victory for the Bharatiya Janata Party. He noted that the atmosphere is filled with enthusiasm and excitement in celebration of democracy. Mr Modi conveyed his belief that BJP would be fortunate to receive the blessings of the people at the rally. Mr Modi had addressed a rally in Kurukshetra on 14th of this month. Voting for 90 member Haryana Assembly will be held on 5th October and Votes will be counted on October 8 along with Jammu and Kashmir.

**AMIT SHAH-MAHA ALLIANCE :** Union Home and Cooperation Minister and senior BJP leader Amit Shah held a meeting with Marathwada BJP office-bearers in Chhatrapati Sambhajinagar to discuss strategies for the upcoming assembly elections. Shah expressed his determination to secure at least 30 seats out of 46 in the Marathwada region. Following the meeting, discussions on seat allocation took place between Amit Shah, Chief Minister Eknath Shinde, and Deputy Chief Minister Ajit Pawar. According to the Chief Minister, an official announcement regarding seat distribution will be made soon.

**TELANGANA-MAOISTS:** Telangana Director General of Police (DGP) Dr Jitender has said the CPI (Maoist) has lost its base in Telangana with no scope left to revive its activities in the State. Responding to a question at the Press conference in Hyderabad last evening, the DGP said, Maoists kept on trying to revive their activities in Telangana but they lost support from people. He added, there have been instances where Maoists killed their own people, who were trying to leave the group and then branded them as police informers.

**TELECOM-MEETINGS :** Telecom Minister Jyotiraditya Scindia held separate meetings with the newly formed Stakeholders Advisory Committee on Telecom Sector Original Equipment Manufacturers, Telecom Service Providers and Tele-Electronic Eco-System in New Delhi yesterday. The meetings focused on making India a hub for telecom product manufacturing and improving the ease of doing business. Mr Scindia emphasized that all Industry segments, Telecom Service Providers, Telecom Industry Associations, Global and Local manufacturers should work together to make India a Telecom Manufacturing hub for the world. He assured that the Ministry of Communications would provide the necessary support and called for cooperation with the industry to realise the establishment of a 'Telecom Manufacturing Zone. The Minister highlighted that the existing government schemes and incentives such as the Production Linked Incentive (PLI) are designed to encourage indigenous manufacturing of telecom products in the country. He said that all these efforts aim at making "Bharat, a product manufacturing nation' and giving a spur to "Make in India, Make for the World for Telecom products" vision. The meetings also reviewed progress on issues taken up previously.

**J&K POLLS-PM :** As the voting for the second phase of Assembly Elections in twenty-six Assembly constituencies in Jammu and Kashmir begins, the Prime Minister has appealed to voters to cast their votes and play their important role in strengthening democracy. In a social media post, the Prime Minister also extended his congratulations to the young voters who are voting for the first time.

**PM-DEENDAYAL BIRTH ANNIVERSARY :** Prime Minister Narendra Modi, Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh have paid tributes to Pandit Deendayal Upadhyaya on his birth anniversary today. In a social media post, the Prime Minister emphasized that the concept of Antyodaya, introduced by the great nationalist thinker will play an invaluable role in achieving the resolution of a developed India. Mr Modi remarked that Pandit Deendayal Upadhyaya's dedication and service to the country will always be remembered. Home Minister described Pandit Deendayal as a patriot, pioneer of integral humanism and great political thinker noting that his idea of Antyodaya strengthened social harmony. Mr Shah added that by following the principles of cultural nationalism advocated by Pandit Deendayal, Prime Minister Modi is ensuring that the benefits of government schemes reach the last person standing in the queue of development. Meanwhile, Defence Minister said that Pandit Deendayal presented a new economic philosophy not only to India but to the entire world and established purity and authenticity in politics. Mr Singh added that Pandit Deendayal's thoughts and his entire life serve as an inspiration for all.

**SRI LANKA PARLIAMENT :** Days after completion of Presidential Election, Sri Lanka now heads towards Parliamentary Elections. A gazette notification was issued last night by the President to dissolve the 225 member Parliament. The elections will be held on 14th of November this year for which Nominations will be received between 4th and 11th October. Mr. Dissanayake was elected as the President of Sri Lanka in a close, three cornered fight. His alliance National People's Power has only three members in the current legislature, two of whom are part of his cabinet including Prime Minister Dr. Harini Amarasuriya.

**BADMINTON-MACAU OPEN :** In Macau Open Badminton, third seed pair of Gayatri Gopichand and Treesa Jolly has advanced to the round of 16 after defeating Japanese duo Akari Sato and Maya Taguchi 15-21, 21-16, 21-14. The Indian duo will now face Taiwan's Lin, Chih-Chun and Teng Chun-hsun in the pre-quater-final, tommorow. In Men's singles, former World number one, Kidambi Srikanth returns to court after recovering from injury he sustained earlier this year. He will take on Israel's Dubovenko Daniil this morning in the round of 32. In another match, Mithun Manjunath will face Huang Yu Kai of Taiwan, while Sameer Verma will face Wang Zhengxing of China. Later in the afternoon, Chirag Sen will clash against Angus Ng Ka Long of Hong Kong and S Sankar Muthusamy Subramaniam will compete against his Thai opponent Pakkapon Teeraratsakul. **In Women's singles,** Tanya Hemnath will face Ting Yu Liang of Taiwanin round of 32 while, Anupama Upadhyaya will face Riko Gunji of Japan. India will also witness an all-Indian clash as Tasnim Mir is set to face Devika Sihag in the afternoon while Isharani Baruah will play against China's Wu, Lou Yu. **In Mixed doubles,** N Sikki Reddy and B Sumeeth Reddy will spearhead India's charge against Malaysian duo of Ho, Lo Ee Loo and Bing Kun, while Ruthvika Shivani Gadde and Rohan Kapoor will face Thailand's duo of Ruttanapak Oupthong and Jhenicha Sudjaipraparat, this morning.

**IMD-WEATHER :** The India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall in the Konkan region, Goa, Central Maharashtra, Gujarat, and Madhya Pradesh till Saturday. The IMD has also predicted heavy to very heavy rainfall today in coastal and interior Karnataka and Vidarbha. Heavy to very heavy rainfall is expected over Assam, Meghalaya, Arunachal Pradesh, Sub-Himalayan West Bengal, and Sikkim till tomorrow. The weatherman said, a low pressure area has formed over West central Bay of Bengal and adjoining Northwest Bay off North Andhra and South Odisha coasts under the influence of cyclonic circulation.